తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, జూన్ 26, 2025 | సంపుటి-1 సంచిక-196 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily



# అడ్డు గోడల పాపం అధికారులదే!







## మూడు నెలల ముందే గ్రామస్తుల ఫిర్యాదు

- అటు వైపు కన్నెత్తి చూడని కలెక్టర్, ఇతర శాఖల అధికారులు
- గోడలు పూర్తయ్యే వరకు సహకరించిన ఆర్సీపురం తహసీల్దార్
- ఆ.. నిర్మాణ సంస్థకు ఇంకా తలొగ్గుతున్న ఆఫీసర్లు
- గోడల గూడుపుటానిపై భగ్గు మంటున్న గ్రామస్తులు



సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగుల పల్లిలో నిర్మిస్తున్న భారీ ప్రహారీ గోడల బాగోతం రోజురోజుకి చర్చ కెక్కుతోంది. రేడియల్ రోడ్డును ఆనుకొని కిలోమీటర్ల మేర ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి చేపట్టిన అడ్డు గోడల పాపం అంతా అధికారులదే అనే విషయం స్పష్టమవుతోంది. తమ గ్రామానికి చెందిన భూములలో ఎవరో ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణాలు చేపట్టారని, వాటిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఏనాడో ఫిర్యాదు చేసినా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఈ సమస్య మరింత జఠిలమైంది. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందినా అటు జిల్లా కలెక్టర్ గాని, ఇటు స్థానిక మండల అధికారులు కాని చర్యలకు ముందుకు రాకపోవడం గోడల బాగోతాన్ని మరింత రచ్చకీడ్చింది. ఓ బడా నిర్మాణ సంస్థ తమ గ్రామంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి భారీ గోడలు నిర్మిస్తుందని ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పుడే అధికారులు స్పందించి ఉంటే పరిస్థితి ఇక్కడి వరకు వచ్చేది కాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ సూపరిండెంట్, ఈఈ, రామచంద్రాపురం రెవెన్యూ అధికారులకు గోడల విషయమై అర్జీలు పెట్టినా ఏ ఒక్క రోజు అటు వైపు చూడలేదని వారు వాపోతున్నారు. కనీసం రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి కూడా లేకుండా ప్రహారీ నిర్మాణాలు చేశారని, ఓ ప్రముఖ నిర్మాణ సంస్థే ఇదంతా చేస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

(రామచంద్రాపురం-సిరిన్యూస్)

వివరాలు 3లో



# మళ్లీ కేసీఆర్ రావాలి అంటుండ్రు

## బీఆర్ఎస్ హయాంలోనే అందరికీ సంక్షేమ ఫలాలు

- రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్
- రైతుబంధు ఎగ్గొట్టినోడు రేవంత్ రెడ్డి
- అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారు
- అన్ని పంటలకు బోనస్ ఏదీ?
- ఇంకా అందని రుణమాఫీ
- విత్తనాలు అందించడంలోనూ కాంగ్రెస్ విఫలం
- మాజీమంత్రి హరీష్ రావు

2

## నాణ్యమైన వైద్య, వైద్యం అందించాలి

6

- మెడికల్ స్టూడెంట్స్‌కు అన్నిరకాల వసతులను కలిపించాలి
- హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం



## గోరంత దీపం.. కొండంత వెలుగు!

### నేటి నుంచి ఆషాఢమాసం ప్రారంభం

- గ్రామదేవతల జాతరల కోలాహలం
- ఆచారంలో ఆరోగ్య సూత్రాలు
- పసక జాతర రహస్యం
- గోరింటాకు సౌందర్యంతో పాటు శారీరక చలవకు సంకేతం
- సంస్కృతి, ఆరోగ్యం, ఆనందాల సంగమం

5

# ఇంద్రేశంలో కూల్చివేతలు!






## అక్రమ నిర్మాణాలకు అండగా చిన్నబాసు?

- జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్..
- డబ్బులియ్యనివారిపై దండయాత్ర
- వెనక్కి లాగుతున్న అదృశ్యశక్తి ఎవరు.?
- ఒకట్రెండు నిర్మాణాల స్లాబ్ల కూల్చివేతలు
- ఆల్ ఇన్ వన్ ప్యాకేజీ ఇవ్వనోళ్లపైనే యాక్షన్
- ఈనెల 13న సిరిలో కథనం
- హుటాహుటిన ఎంక్వైరీ చేసిన డీఎల్పీవో
- పదుల సంఖ్యలో అక్రమ అపార్టుమెంట్లు
- బిల్డర్లను భయపెట్టి వసూళ్లు.?
- జిల్లా అధికారి పాత్రపై అనుమానాలు.?

పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో బుధవారం అధికారులు తూతూ మంత్రంగా అక్రమ అంతస్తుల కూల్చివేతలు ప్రారంభించారు. ఈ నెల 13న సిరి పత్రికలో వచ్చిన అక్రమ నిర్మాణాల అడ్డా... ఇంద్రేశం అనే కథనంపై ఉలిక్కి పడిన జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారి తక్షణమే విచారణ చేసి రిపోర్టు ఇవ్వాలని డీఎల్పీవోకు ఆదేశాలిచ్చారు. అదే రోజు హుటాహుటిన సంగారెడ్డి నుంచి ఇంద్రేశం వచ్చిన డీఎల్పీవో ఇంద్రేశంలో సిరి ప్రచురించిన అక్రమ కట్టడాలను పరిశీలించారు. పలు భవనాలకు జీ ప్లస్ టూ పర్మిషన్లు తీసుకుని ఐదంతస్తుల వరకు కట్టినట్టుగా తేల్చారు. డీఎల్పీవో సమర్పించిన రిపోర్టు ప్రకారం తక్షణం అక్రమ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని డీపీవో ఆదేశించారు. బుధవారం ఇంద్రేశంలో తూతూ మంత్రంగా కొన్ని భవంతుల నిర్మాణాల అదనపు స్లాబ్లను పంచాయితీ సిబ్బంది కూల్చివేసింది. అది తూతూ మంత్రపు చర్యగా చూసినవారు పేర్కొంటున్నారు. ఒక పద్ధతిగా ఇలా చేయడం అలవాటుగా మార్చారని చెబుతున్నారు. చిన్నబాస్ గేమ్ ప్లాన్‌కు వెనకున్న అదృశ్య శక్తి అండగా నిలుస్తున్నదని సమాచారం.

-పటాన్చెరు, (సిరి న్యూస్)

4







# మళ్లీ కేసీఆర్ రావాలి అంటుండ్రు



- బీఆర్ ఎస్ హయాంలోనే అందరికీ సంక్షేమ ఫలాలు
- రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్
- రైతుబంధు ఎగ్గొట్టినోడు రేవంత్ రెడ్డి
- అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారు
- అన్ని పంటలకు బోనస్ ఏదీ
- ఇంకా అందని రుణమాఫీ
- విత్తనాలు అందించడంలోనూ కాంగ్రెస్ విఫలం
- మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, జూన్ 25 (సిరి న్యూస్) :** ప్రజలు కోరుకుంటున్న విధంగా మళ్లీ కెసిఆర్ పాలన వస్తుందని, అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు. ప్రశాంత్ పాటిల్ కు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జిల్లా సీనియర్ నాయకుడు జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ తో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసి లు సీనీయర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని,మళ్ళీ కెసిఆర్ రావాలి..కావాలి అంటున్నారని,మల్ల పదేండ్ల దాకా కాంగ్రెస్ పార్టీ విత్తనం కూడా పుట్టకుంట రేవంత్ రెడ్డి చేసిండు అని ఆరోపించారు. అబద్దాల్లో సీఎం రేవంత్ రెడికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నాడని,కేసీఆర్ కిట్టు బందు, బతుకమ్మ చీరలు బందు,గ్రామ పంచాయతీలో టాక్టర్లకు డిజిల్కు డబ్బులు లేక బందు పెట్టిర్రు..మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టిండు,పోయిన యాసంగికి ఎగ్గొట్టిండు, కాలేజీలో విద్యార్థులకు ఇరవై నెలల నుండి ఫీజు రీయింబర్స్ మెంటు లేదు,మీ చిల్లర ఉపన్యాసాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని,ఓడిపోతామని భయంతోనే కదా మహేష్ కుమార్ గౌడ్ అని సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఎన్నో ప్రాజెక్టులు,ఎన్నో పెండింగ్ ప్రాజెక్ట్ లను నిర్మించారని,రైతులకు అండగా నిలిచిన పార్టీ,కేవలం బిఆర్ఎస్ పార్టీ అన్నారు. అన్ని పంటలకు బోనస్ అన్నావ్ ఎగ్గొట్టావ్..రుణమాఫీ ఏ ఊర్లో పూర్తిగా జరిగిందో చెప్పు అని మండిపడ్డారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదు, ఇప్పుడు మీ పాలనలో జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి దొరకని పరిస్థితి చేశారని,కనీసం రైతులకు విత్తనాలు సరఫరా చేయడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ టీవీలో కూర్చుందామో చెప్పు..ఎక్కడ మాట్లాడుతామో చెప్పు..నేను సిద్ధం..నువ్వు వస్తావా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అని సూటిగా సంధించారు. అసెంబ్లీ పెట్ట చేతగాక పారిపోతున్నారని,వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని,బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారని, కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని,మళ్లీ సర్పంచ్, మండల,జిల్లా పరిషత్తులు గెలవాలి..అందరం కలసి ఐక్యత తో ముందుకు పోదామని భరోసా ఇచ్చారు.

# ఆయిల్ ఫామ్ రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం

- కేసీఆర్ ఆలోచన విధానం వల్లే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ
- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించిన హరీష్ రావు

**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్) :** ఆయిల్ ఫామ్ పంటల వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుందని కేసీఆర్ ఆలోచన విధానంతో నాడు నాటిన ఆయిల్ ఫామ్ రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపడం సరికాదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. నంగునూర్ మండలం నర్మేట లో నిర్మాణం లో ఉన్న అయిల్ ఫామ్ ఫ్యాక్టరి పనులను, ఫ్యాక్టరి పనుల పురోగతి పై క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. అయిల్ ఫామ్ రైతుల పట్ల తీవ్ర నష్టం, నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల పై హరీష్ రావు మండిపడ్డారు.ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ,రైతులకు లాభదాయకమైన పంటలు పండాలని ఆయిల్ పామ్ ప్యాక్టరీలను నాటి సీఎం కెసిఆర్ఏర్పాటు చేశారని,సిద్దిపేట జోన్ కి రూ.మూడు వందల కోట్లతో ఏసియా ఖండంలోనే అత్యుతమైన ప్యాక్టరీ నిర్మించామని,ఆయిల్ తయారు చేసి ప్యాకింగ్ వరకు ఇక్కడే ఏర్పాటు జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రంగనాయక సాగర్ నుండి నీళ్లు ఈ ప్రాజెక్ట్ కు అందిస్తున్నామని,కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే ఆయిల్ పామ్ సాగు, ప్యాక్టరీ వచ్చిందని, కరువు ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు అయ్యిందంటే కెసిఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. ప్రభుత్వ జీతాగాళ్ళు వలె రైతులకు ఆదాయం వస్తుందని,అన్ని జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కు సహకరించానని చెప్పుకొచ్చారు. బీజేపీ దేశంలోని రైతులను చిన్నచూపు చూస్తుందని,బీజేపీ మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఉసూరు పోసుకుందని ఆరోపించారు. కెసిఆర్ ముందుచూపుతో ఇక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం శుభపరిణామమని, ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్యాక్టరీ వరమని,యువత కి ఇక్కడ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.










# అడ్డు గోడల పాపం అధికారులదే!

## మూడు నెలల ముందే గ్రామస్తుల ఫిర్యాదు

- అటు వైపు కన్నెత్తి చూడని కలెక్టర్, ఇతర శాఖల అధికారులు
- గోడలు పూర్తయ్యే వరకు సహకరించిన ఆర్సీపురం తహసీల్దార్
- ఆ.. నిర్మాణ సంస్థకు ఇంకా తలొగ్గుతున్న ఆఫీసర్లు
- గోడల గూడుపుటానిపై భగ్గు మంటున్న గ్రామస్తులు

### రైల్వే స్టేషన్‌కు దారి లేకుండా గోడలు కట్టారు : లింగం, నాగులపల్లి

నాగులపల్లి గ్రామం అవతల ఉన్న రైల్వే స్టేషన్‌కు పోయే వీలు లేకుండా భారీ గోడలు కడుతున్నారు. గోడలు ప్రారంభ దశలోనే రామచంద్రాపురం తహసీల్దార్‌కు ఫిర్యాదులు చేసినం. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. మా గ్రామస్తులకు దారి లేకుండా నిర్మిణాలు చేస్తున్నా అందరూ చూస్తూ ఉండిపోతున్నారు. ఇలాంటి సమస్యలపై రెవెన్యూ అధికారులు స్పందించపోతే ఇంకా ఎవరికి చెప్పుకోవాలి. మూడు నెలల క్రితం గోడలకు ఆపి ఉంటే బాగుండేది. ఇకనైనా అధికారులు గోడలను ఆపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం : మల్లేశం గౌడ్, నాగులపల్లి



మా గ్రామంలో నిర్మిస్తున్న ప్రహారీ గోడల విషయంలో ఏప్రిల్ నెలలోనే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాను. నాగులపల్లి గ్రామం సర్వే నంబర్ 134, 135 లలో కూడా ఓ నిర్మాణ సంస్థ అక్రమంగా చొరబడిందని కూడా విన్నవించాం. ఇదే విషయమై ఆర్అండ్‌బీ చేవెళ్ల డివిజన్ ఈఈకి, ఎస్ఈ హైదరాబాద్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. కానీ ఏ ఒక్క అధికారి కూడా కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలను ఆపలేదు సరికదా వారికి సపోర్ట్ చేశారు. అక్కడ నిర్మాణాలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతన్న వారిపై ఇప్పటికైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి.



(రామచంద్రాపురం-సిరిన్యూస్) సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో నిర్మిస్తున్న భారీ ప్రహారీ గోడల బాగోతం రోజురోజుకి చర్చకెక్కుతోంది. రేడియల్ రోడ్డును ఆనుకొని కిలో మీటర్ల మేర ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి చేపట్టిన అడ్డు గోడల పాపం అంతా అధికారులదే అనే విషయం స్పష్టమవుతోంది. తమ గ్రామానికి చెందిన భూములలో ఎవరో ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణాలు చేపట్టారని, వాటిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఏనాడో ఫిర్యాదు చేసినా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఈ సమస్య మరింత జఠిలమైంది. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందినా అటు జిల్లా కలెక్టర్ గాని, ఇటు స్థానిక మండల అధికారులు కాని చర్యలకు ముందుకు రాకపోవడం గోడల బాగోతాన్ని మరింత రచ్చకీడ్చింది. ఓ బడా నిర్మాణ సంస్థ తమ గ్రామంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి భారీ గోడలు నిర్మిస్తుందని ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పుడే అధికారులు స్పందించి ఉంటే పరిస్థితి ఇక్కడి వరకు వచ్చేది కాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ సూపరిండెంట్, ఈఈ, రామచంద్రాపురం రెవెన్యూ అధికారులకు గోడల విషయమై అర్జీలు పెట్టినా ఏ ఒక్క రోజు అటు వైపు చూడలేదని వారు వాపోతున్నారు. కనీసం రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి కూడా లేకుండా ప్రహారీ నిర్మాణాలు చేశారని, ఓ ప్రముఖ నిర్మాణ సంస్థే ఇదంతా చేస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



### అడు గోడలకు అండగా ఆర్సీపురం తహసీల్దార్...

నాగులపల్లిలో నిర్మిస్తున్న అడ్డు గోడలకు అండగా రామచంద్రాపురం తహసీల్దార్ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గోడల విషయంపై ఫిర్యాదులు చేయడానికి వెళ్లిన గ్రామస్తులను, స్థానిక లీడర్లను సదరు అధికారే డైవర్ట్ చేశారని, అంతేగాక ఆ బడా నిర్మాణ సంస్థ నుండి రాయభారాలు నడిపారని బహిరంగంగా వినిపిస్తున్న మరో ఆరోపణ. ఫిర్యాదులు అందినా గోడల వైపు తహసీల్దార్ కన్నెత్తి కూడా చూడలేదనే విషయం గ్రామస్తులు చేస్తున్న ఆరోపణలకు ఊతమిస్తోంది. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తున్నారని తెలిసినా రెవెన్యూ అధికారులు ఫీల్డ్ విజిట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నాగులపల్లి అడ్డు గోడల విషయమై తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డిని సంప్రదించినా ఆయన ఎలాంటి సమాధానాలు ఇవ్వకపోవడం మరో కొస మెరుపు. కర్త, కర్మ, క్రియ ఎవరో తెలిసినప్పుడు అధికారులు చర్యలు ఎందుకు తీసుకోరని గ్రామస్తులు మండిపడుతున్నారు.










# ఇంద్రేశంలో కూల్చివేతలు!



## అక్రమ నిర్మాణాలకు అండగా చిన్నబాసు?

- జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్..
- డబ్బులియ్యనివారిపై దండయాత్ర
- వెనక్కి లాగుతున్న అదృశ్యశక్తి ఎవరు.?
- ఒకట్రెండు నిర్మాణాల స్లాబ్ల కూల్చివేతలు
- ఆల్ ఇన్ వన్ ప్యాకేజీ ఇవ్వనోళ్లపైనే యాక్షన్
- ఈనెల 13న సిరిలో కథనం
- హుటాహుటిన ఎంక్వైరీ చేసిన డీఎల్పీవో
- పదుల సంఖ్యలో అక్రమ అపార్టుమెంట్లు
- బిల్డర్లను భయపెట్టి వసూళ్లు.?
- జిల్లా అధికారి పాత్రపై అనుమానాలు.?

**పటాన్చెరు, జూన్ 25 (సిరి న్యూస్) :** పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో బుధవారం అధికారులు తూతూ మంత్రంగా అక్రమ అంతస్తుల కూల్చివేతలు ప్రారంభించారు. ఈ నెల 13న సిరి పత్రికలో వచ్చిన అక్రమ నిర్మాణాల అడ్డా... ఇంద్రేశం అనే కథనంపై ఉలిక్కి పడిన జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారి తక్షణమే విచారణ చేసి రిపోర్టు ఇవ్వాలని డీఎల్పీవోకు ఆదేశాలిచ్చారు. అదే రోజు హుటాహుటిన సంగారెడ్డి నుంచి ఇంద్రేశం వచ్చిన డీఎల్పీవో ఇంద్రేశంలో సిరి ప్రచురించిన అక్రమ కట్టడాలను పరిశీలించారు. అనుమతులు ఎంతకు తీసుకుని ఎన్ని అంతస్తులు కడుతున్నారో రికార్డు చేసుకున్నారు. ఇంద్రేశంలో చూసిన విషయాలను డీపీవోకు రిపోర్టు చేశారు. డీఎల్పీవో రిపోర్టులో పలు భవనాలకు జీ ప్లస్ టూ పర్మిషన్లు తీసుకుని ఐదంతస్తుల వరకు కట్టినట్టుగా తేల్చారు. సెట్ బ్యాక్ కూడా వదలకుండా భవనాలను నిర్మించారని పేర్కొన్నట్టు సమాచారం. డీఎల్పీవో సమర్పించిన రిపోర్టు ప్రకారం తక్షణం అక్రమ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని డీపీవో ఆదేశించారు. ఆపై చర్యలకు దిగాల్సిన పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఎందుకో మౌనం పాటిస్తున్నారు. ఆల్ ఇన్ వన్ ప్యాకేజీలు మాట్లాడిన చిన్నబాసు నా ఇలాకాలో ఎలా కూలుస్తారంటూ అడ్డం పడటంతోనే రిపోర్టులపై యాక్షన్‌కు అధికారులు వెనుకాడినట్టుగా ప్రచారమైంది. చిన్నబాసు పంపే వాటా సంగారెడ్డిలోని ప్రధాన కార్యాలయంలోని అదృశ్య శక్తికి కూడా అందుతున్నట్టుగా ప్రచారంలో ఉంది. మొత్తానికి డీపీవో ఆదేశించిన అంగుళం మేరకు కూల్చివేతలు జరుగలేదు. ఆ తరువాత చిన్నబాసు అందరిని మేనేజ్ చేసి తీర్థయాత్రలకు వెళ్లి తీరిగ్గా వచ్చినట్టుగా గ్రామస్తులు చెబుతున్నారు. తీర్థయాత్రల తరువాత డీపీవో ఆదేశాలు అమలు చేయాల్సిన బాధ్యత గుర్తుకు వచ్చి అధికారులు ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాలు, అదనపు అంతస్తులపై యాక్షన్ తీసుకుంటామని చర్యలకు దిగారు. ఆ యాక్షన్లో భాగంగానే బుధవారం ఇంద్రేశంలో తూతూ మంత్రంగా కొన్ని భవంతుల నిర్మాణాల అదనపు స్లాబ్లను పంచాయితీ సిబ్బంది కూల్చివేసింది. అది తూతూ మంత్రపు చర్యగా చూసినవారు పేర్కొంటున్నారు. ఒక పద్ధతిగా ఇలా చేయడం అలవాటుగా మార్చారని చెబుతున్నారు. చిన్నబాస్ గేమ్ ప్లాన్‌కు వెనకున్న అదృశ్య శక్తి అండగా నిలుస్తున్నదని సమాచారం.

### సెట్ బ్యాక్ ల జోలికి పోరా.?

అపార్టుమెంట్లు నిర్మిస్తున్న బిల్డర్లు ఎక్కడ కూడా సెట్ బ్యాక్‌లు వదలడం లేదు. ఎక్కడ ట్రాన్స్ఫార్మర్లు పెట్టుకునే జాగా వదలడం లేదు. రోడ్లు కబ్జా చేసి ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. సెట్ బ్యాక్ ను వదలకుండా అదనంగా కలిసొస్తున్న స్థలాన్ని డబుల్ బెడ్రూంలకు వాడుకుని లబ్ధిపొందుతున్నారు. హెచ్‌ఎండీఏ స్థాయిలో చుట్టూ రోడ్డు ఉంటేనే నిర్మాణం చేయాలి. పంచాయతీలనుంచి అక్రమ పద్ధతిలో ఆల్ ఇన్ వన్ ప్యాకేజీలో పర్మిషన్లు తీసుకున్నవారికి ఎలాంటి సెట్ బ్యాక్‌లు అవసరం లేదు. ఆ ధీమాను డబ్బులు పుచ్చుకున్న చిన్నబాస్ కల్పిస్తాడు. బుధవారం జరిగిన కూల్చివేతల్లోను చిన్నబాస్ తనకు బ్యాలెన్స్ ఉన్న బిల్డర్లపై, రాజకీయ ప్రమేయంతో తనను పట్టించుకోకుండా నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లపై దండయాత్ర చేసినట్టుగా ప్రచారం అవుతున్నది. భారీగా వసూలు చేస్తున్న డబ్బుల్లో జిల్లా అధికారులకు కూడా వాటా పంపుతున్నట్టుగా చెబుతుంటారు. చిన్నబాస్‌పై ఈగ కూడా వాలకుండా చేస్తున్న అదృశ్య శక్తి ఎవరన్నది కూడా ప్రజల్లో చర్చకు వస్తున్నది. దాదాపు నాలుగేళ్లుగా ఇంద్రేశం కేంద్రంగా ఎన్ని అపార్టుమెంట్లకు పర్మిషన్లు ఇచ్చారు. జీ ప్లస్ టూ పర్మిషన్లు ఎన్నింటికీ ఇచ్చారు.? అనేది తేలడం లేదు. పైగా ప్రత్యేక పంచాయతీ అధికారుల పాలన వచ్చిన తరువాత ఇచ్చిన పర్మిషన్లు ఎన్ని అనేవి అధికారులు తేల్చడం లేదు. డీఎల్పీవో ఇంద్రేశంలో పర్యటించి విచారణ నిర్వహించి రిపోర్టులు డీఎల్పీవోకు సమర్పించారు. దాంట్లో ఎన్ని అక్రమంగా నిర్మాణంలో ఉన్నాయో గుర్తించారు. ఎన్ని సెట్ బ్యాక్లు లేకుండా ఉన్నాయి...ఎన్ని అక్రమ అంతస్తులతో ఉన్నాయని తేల్చడం లేదు. అదో పెద్ద చిదంబర రహస్యంగా మార్చారు. చిన్నబాస్ కు పూర్తి పవర్ ఇచ్చి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన అదృశ్య శక్తిపై జిల్లా కలెక్టర్ నజర్ పెట్టాల్సిన అవసరం ఉంది. పంచాయతీ రాజ్ శాఖలో జరుగుతున్న బహిరంగ అవినీతిపై విచారణ నిర్వహించాలి. త్వరలో ఇంద్రేశంలో పంచాయతీ పాలన ముగిసి మున్సిపాలిటీశాఖ పాలన ప్రారంభం అవుతుంది. ఇక్కడ లంచాలు మింగిన వ్యక్తులపై శాఖాపరమైన విచారణ ఉండదా.? ఇంద్రేశంలో స్పెషల్ అధికారుల పాలనలో జరిగిన అక్రమ పర్మిషన్ల వ్యవహారంలో తీగను లాగాల్సిన అవసరం ఉంది. కోట్ల రూపాయల లంచాలు మింగిన చిన్నబాస్‌పై చర్యలుంటాయా.? ఉండవా అనేది వేచి చూడాలి.

ఆషాఢం వచ్చింది. ప్రకృతి పచ్చగా కళకళలాడుతోంది. పల్లెల్లో పండుగ వాతావరణం, ఆధ్యాత్మికత, ఆరోగ్యం కలగలిసిన అద్భుతమైన సంప్రదాయాలకు ఈ మాసం ప్రతీక. నల్లటి మేఘాలు ఆకాశాన్ని కమ్మేసి చిటపట చినుకులతో భూమికి స్వాగతం పలుకుతాయి. పల్లెసీమల్లో పొలాలు పచ్చగా కళకళలాడుతూ రైతు గుండెల్లో ఆశలు చిగురిస్తాయి. ఆధ్యాత్మికంగా సాంస్కృతికంగా ఎంతో ప్రాధాన్యమున్న ఈ మాసం గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తీసుకొస్తుంది. ఇది కేవలం ఒక నెల మాత్రమే కాదు. మన సంస్కృతి, సంప్రదాయాలు, నమ్మకాలు, ఆరోగ్య సూత్రాల సమ్మేళనంగా చెప్పవచ్చు.

(పాపన్నపేట-సిరిన్యూస్)



నేటి నుంచి ఆషాఢ మాసం ప్రారంభం

- పల్లెల్లో పచ్చదనం, పండుగ వాతావరణం
- గ్రామ దేవతల జాతరల కోలాహలం
- అంటువ్యాధుల నుండి రక్షణ
- ఆచారంలో దాగివున్న ఆరోగ్య సూత్రం
- పసక జాతర రహస్యం
- పసుపులో దాగున్న అద్భుత ఆరోగ్య లాభం
- గోరింటాకు సౌందర్యంతో పాటు శారీరక చలవకు సంకేతం
- సంస్కృతి, ఆరోగ్యం, ఆనందాల సంగమం

# గోరంత దీపం.. కొండంత వెలుగు!

## ఆషాడంలో సంప్రదాయం, ఆరోగ్యం, ఆనందాల సంగమం!





జాతరల సందడి... బోనాల కోలాహలం..

ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు విశేష పూజలు, జాతరలు నిర్వహించడం ఒక ముఖ్యమైన ఆచారం. ముఖ్యంగా తెలంగాణలో బోనాల పండుగను ఆషాఢ మాసంలోనే ఘనంగా జరుపుకుంటారు. పోచమ్మ, దుర్గమ్మ, ఎల్లమ్మ, మారెమ్మ, పెద్దమ్మ వంటి గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారు. బోనాలలో భాగంగా భక్తులు పసుపు, కుంకుమలతో అలంకరించిన మట్టి కుండల్లో అన్నం, పాలు, బెల్లం కలిపి వండిన నైవేద్యాన్ని తయారు చేస్తారు. ఈ బోనాలను తలమీద పెట్టుకుని, డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయాలకు ఊరేగింపుగా తీసుకెళ్లి దేవతలకు సమర్పిస్తారు. అమ్మవారిని శాంతింపజేయడానికి, పంటలు బాగా పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ చేసే ఈ పండుగ, వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నుండి ప్రజలను రక్షించే ఒక సామూహిక ప్రయత్నంగా చూస్తారు.

### ఆచారంలో దాగివున్న ఆరోగ్య సూత్రం

ఆషాఢ మాసంలో దేవతలకు పూజలు చేస్తే అంటువ్యాధులు దూరమై, గ్రామం సుభిక్షంగా ఉంటుందని ప్రజల ప్రగాఢ నమ్మకం. కొన్ని ప్రాంతాల్లో దేవతలకు జంతుబలులు కూడా సమర్పిస్తారు. దీని వెనుక కేవలం ఆధ్యాత్మిక అంశం మాత్రమే కాకుండా, ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన ఒక శాస్త్రీయ దృక్పథం కూడా దాగి ఉందని పెద్దలు అంటారు.

### పసక జాతర.. ఆరోగ్య రహస్యం పసుపులోనే

ఆషాఢ మాసంలో జరిగే ముఖ్యమైన జాతరల్లో పసక జాతర ఒకటి. పసక అంటే పసుపు అని అర్థం. ఈ జాతరలో భాగంగా ప్రజలు పసుపు నీళ్లు చల్లుకుంటారు. వందల ఏళ్ల నుంచి వస్తున్న ఈ ఆచారం వెనుక ఒక ముఖ్యమైన శాస్త్రీయ కారణం ఉంది. వర్షాకాలం ప్రారంభమయ్యే ఆషాఢ మాసంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ. పసుపుకు క్రిమిసంహారక గుణాలున్నందున, పసుపు నీళ్లు చల్లుకోవడం వల్ల పరిసరాలు పరిశుభ్రమై, వ్యాధులు వ్యాపించకుండా ఉంటాయని నమ్ముతారు. ఇది కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా, ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూడా ఎంతగానో తోడ్పడుతుంది. చెప్తుంటారు.

### గోరింటాకు సౌందర్యంతో పాటు శరీరానికి చలువ..

ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ముఖ్యమైన ఆచారం. గోరింటాకు పెట్టుకోవడం వల్ల చేతులకు అందం రావడమే కాకుండా, శరీరానికి చలవ చేస్తుంది. ఈ మాసంలో వాతావరణంలో మార్పుల వల్ల శరీరంలో వేడి పెరుగుతుంది. గోరింటాకు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, చేతులకు పగుళ్లు రాకుండా చూస్తుంది. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన వధూవరులకు ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక సాంప్రదాయంగా వస్తుంది. ఇది కేవలం ఒక సౌందర్య సాధనం మాత్రమే కాదు, శరీరానికి ఆరోగ్యాన్ని ప్రసాదించే సహజ ఔషధం. ఆషాఢ మాసం మన సంస్కృతిలో ఎంతగానో మిళితమై ఉంది. ఈ మాసం గ్రామాలకు సరికొత్త శోభను తీసుకొచ్చి, ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతుంది. ఈ ఆచారాలు మనకు కేవలం పండుగ వాతావరణాన్ని మాత్రమే కాకుండా, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని కూడా అందిస్తాయి.

# కొత్తది నిర్మించారు.. పాతది వదిలేశారు

- మంత్రి ఆదేశాలు బేఖాతర్
- ఆసుపత్రి డిస్మెంటల్‌లో ఎవరిది నిర్లక్ష్యం





**హత్నూర, జూన్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి నిర్మించడానికి దాతలు స్థానిక గ్రామస్తులైన రాచర్ల నర్సింలు, రాచర్ల వెంకటేశం గ్రామ ప్రజల కోసం ఆసుపత్రి నిర్మించడానికి 7 ఎకరాల భూమి స్థలం ఇచ్చారు. అప్పటి ప్రభుత్వం తెలుగుదేశం ఉండగా సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా విట్టల్ రెడ్డి హాయంలో ప్రభుత్వ నిధులతో 1995-1996 లో ఆసుపత్రి నిర్మించారు.ఆ తరువాత ఈ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి శిథిలా వ్యవస్థలో ఉన్నందున పరిశీలించి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చొరవతో 1.56 లక్షల నిధులు కేటాయించి భూమి పూజ 10 జనవరి 2023 లో చేసి ఆసుపత్రిని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా నిర్మించి మార్చారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి 25 అక్టోబర్ 2024 లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అంగరంగా వైభవంగా ప్రారంభించారు.ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉన్నారు. అప్పుడు మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రి ముందు ఉన్న పాత ఆసుపత్రి పూర్తిగా శిథిలా వ్యవస్థలో నిరుపయోగంగా ఉన్నదానిని పూర్తిగా డిస్‌మెంటల్ చెయ్యాలని ఆరోగ్యశాఖ మంత్రిలు దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ వివరించారు. చికిత్స కోసం వచ్చే రోగులకు ఈ ఆసుపత్రి మొత్తం అడ్డంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు మేరుగైన చికిత్స వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, అత్యవసర వైద్యం కోసం అందించడానికి ప్రాథమిక కేంద్రం కీలక పాత్ర ఒక వైపు పోషిస్తుంది. డిస్మెంటల్ చేయడం మరిచి పోయి ఏమీ చేయకుండా పట్టించుకోకుండా అలానే వదిలేశారు. ఇలా మంత్రి ఆదేశాలు బేఖాతర్ చేస్తున్నారు. ఈ ఆసుపత్రిలో 18 మంది విధులు నిర్వహిస్తారు. వారు ఒక డాక్టర్, స్టాఫ్ నర్సులు ఇద్దరు, ఏ ఎన్ ఎం లు 7 గురు, ఎల్ పి ఒకరు, ఫార్మసీ ఒకరు, ఎం ఎల్ హెచ్ పి ముగ్గురు, హెల్త్ అసిస్టెంట్ ఇద్దరు, సూపర్వైజర్ ఒకరు, ఆసుపత్రి కొత్తగా నిర్మించారు.



### సమస్యలు :

రాత్రి సమయంలో కానీ వాచ్మెన్, సెక్రెటరీ లేదు దీని వలన ఆసుపత్రిలో దొంగలు , గతంలో కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. బోరు మోటర్ పైపులతో సహా ఎత్తుకెళ్లారు.రాత్రి అయితే ఇలా ఆసుపత్రి పరిస్థితి ఉంది. పాత ఆసుపత్రి ముందు ఉండడం వలన కొత్త ఆసుపత్రి మొత్తానికి కనిపించకుండా పోయింది. దీనివలన ప్రస్తుతం చికిత్స కోసం కొత్తవారు వచ్చిన తిరిగి చికిత్స చేసుకోకుండా వెళ్ళిపోతున్నారు. కొత్త ఆసుపత్రి నిర్మించింది తెలుసుకున్న వాళ్లే ఆసుపత్రికి వస్తున్నారు. చికిత్స పొందుతున్నారు. వచ్చిన వారు ఈ పాత ఆసుపత్రి ముందు కూర్చుంటున్నారు, పడుకుంటున్నారు. ఎప్పుడు ఏ రోగులపై పడుతుందని,కోతులకు విషాసర్పాలకు అడ్డ గా మారిందని భయాందోళనకు గురవుతున్నము. ఇలాంటి సమస్యలు ఉన్నాయనీ పీహెసి అన్నారు. స్థానికులు వివరిస్తూ..ఈ పాత ఆసుపత్రి పూర్తిగా శిథిలా వ్యవస్థలో నిరుపయోగంగా పడి ఉన్న కొత్త ఆసుపత్రి ముందు ఉండి కొత్త ఆసుపత్రికి చికిత్సకోసం వచ్చినప్పు ఇబ్బందిగా మారిందని స్థానికులు వాపోతున్నారు.కొత్తది నిర్మించారు పాతది వదిలేశారు. వైద్యులు ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు పోతున్నారో సరిగ్గా తెలియడం లేదని, రక్త పరీక్షలకు వచ్చినప్పుడు ఫార్మా సిస్టులు అప్పుడప్పుడు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ లేదా సంబంధిత అధికారులు మంత్రి ఆదేశానుసారం స్పందించి పరిశీలించి ఈ పూర్తిగా శిథిల వ్యవస్థలో నిరుపయోగంగా ఉన్న ఆసుపత్రిని పూర్తిగా డిస్మెంటల్ చేయాలని స్థానికులు కోరారు.



# నాణ్యమైన వైద్య, వైద్యం అందించాలి

- మెడికల్ స్టూడెంట్స్ కు అన్నిరకాల వసతులను కలిపించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి
- హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి
- డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం
- ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రి తనిఖీ



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 25 (సిరి న్యూస్) :** సంగారెడి జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాలను డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ విద్యార్థులకు ఉండవలసిన కనీస వసతులు క్లాస్ రూమ్స్, మెడికల్ ల్యాబ్స్, విద్యార్థుల హాస్టల్ రూమ్, తదితర వసతులను ఆయన తనిఖీ చేశారు.

ఆనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. భోజనం, నాణ్యతను, క్లాస్ భోదించే విధానం గురించి అడిగి తెలుకున్నారు. మెడికల్ విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, విలువలతో కూడిన విధ్యను అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు.

యువత మాదక ద్రవ్యాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా పోలీసుశాఖ కోఆర్డినేషన్ తో విద్యార్థులల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా హాస్పిటల్ ను సందర్శించి, హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రతను, పురుషుల, మహిళల వర్డ్స్ పరిశుభ్రత, ఐ.సి.యు లో ఉండవలసిన అత్యవసర సదుపాయాలను పరిశీలించారు.

అదేవిధంగా రోగులకు అందించే ఆహారం తయారీ నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. కార్పొరేట్ హాస్పిటల్లకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధురి, సూపరిండెంట్ అనిల్ కుమార్, సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన బగలాముఖి శక్తిపీఠం



- పూజలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివంపేట్ జూన్ 25 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి ప్రీతి వంతమైన రోజు అమావాస్య కావడంతో దేశ నలుమూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. అమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాస కులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాముఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృ తాలతో అభిషేకం ఆ రిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగించారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటే శ్వర శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింప జేసే శత్రుకారిని స్తంభ దేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటే శ్వర శర్మ అన్నారు అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలి తాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**భక్తులకు అన్నదాన కార్యక్రమం :**

బగలాముఖి ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం బైరు ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో బైరు ప్రమోద్ రెడ్డి సంధ్యారాణి దంపతులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా , కార్పొరే షన్ చైర్మన్ మట్టం బిక్షపతి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,మండల బి ఆర్ఎస్ నాయకులు , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేష్, లక్ష్మీ నరసయ్య, ముద్దగళ్ళ రాజు , సందీప్ పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# వనదుర్గ భవానీ మాతకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూజలు



**పాపన్నపేట, జూన్ 25 (సిరి న్యూస్) :** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శ్రీ వనదుర్గ భవానీ మాత ఆలయాన్ని సందర్శించారు. ఆయనతో పాటు కమిషన్ సభ్యులు నీలిమ దేవి, రాంబాబు నాయక్, శంకర్, లక్ష్మీ నారాయణ, ప్రవీణ్ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కమిషన్ బృందానికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. పూజల తర్వాత అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజే శారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ కమిషన్ సభ్యులను కండువా లతో సత్కరించి, అమ్మవారి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్, ఆలయ సిబ్బంది సూర్య, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మచారి, రవికుమార్, శ్యామ్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ ఉద్దిన్



**మెదక్ టౌన్, జూన్ 25 (సిరిన్యూస్) :** రైతులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుం దని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ ఉద్దిన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం రూ. 1.04 లక్షలు ఖర్చు చేసిందన్నారు. ముక్యంగా సన్నబియ్యం ధాన్యం కొనుగోలు, వరికి బోనస్‌కు రూ. 43వేల కోట్లు ఖర్చు చేసిందనీ తెలిపారు. ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు. రైతుల పంట రుణమాఫికి 21 వేల కోట్లు రూపాయలు కేటాయించి,25 లక్షల రైతుల కుటుంబాలకు వెన్నుగా నిలిచిందన్నారు. రైతు భరోసాకు 9వేల కోట్లు కేటాయిం చడంతో పాటు, పంట పండించే ప్రతి ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్ లో వేయడం జరిగిందన్నారు. రైతు బీమా కు 2వేల కోట్లు వెచ్చించారనీ, పంట నష్ట పరిహారానికి 260 కోట్లు ఖర్చు చేసిందనీ తెలిపారు.

# 1975 జూన్ 25 చీకటి రోజు

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు

**మెదక్ టౌన్ జూన్ 25 (సిరి న్యూస్) :** 1975 జూన్ 25 ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనే యులు అన్నారు. మెదక్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు వోల్లాస్ మల్లేశం అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక రోజును నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ని విధించిందని అన్నారు. 1971 లో పార్లమెంట్ ఎలక్షన్లలో రాయపలే నుండి ఇందిరాగాంధీ పోటీ చేస్తే ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా రాజ్ నారాయణ పోటీ చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా అధికారం అడ్డం పెట్టుకొని ఇందిరా గాంధీ గెలవడం జరిగింది. అవినీతితోనే గెలిచిందని రాజ్ నారాయణ ఆరోపణ దానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టులో ఒక పిటిషన్ వేయగా, అవినీతి తోటి గెలిచిందని కోర్టు తీర్పు ఇవ్వగా ఇందిరా గాంధీ ఎన్నికను రద్దు చేయడం జరిగింద న్నారు. అందుకే జూన్ 25 ను రాజ్యాంగంలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, సుభాష్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మెదక్ అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్,కిసాన్ మోర్చా, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి,మెదక్ జిల్లాలోని వివిధ మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు,జిల్లా నాయకులు వివిధ మండలాల మోర్చాల అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




# ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

- మరొకరికి గాయాలు



**మనోహరాబాద్, జూన్ 25 (సిరి న్యూస్) :** టీవీఎస్ మోటర్ పై వెళ్తున్న వారిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపూర్ గ్రామానికి చెందిన కుక్కదువు మల్లేష్, చోలిపేట యాదగిరి లు టీవీఎస్ మోటార్ పై మనోహరాబాద్ కు వెళుతుండగా జీడిపల్లి శివారు ఐటిసి పరిశ్రమ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ గరుడ బస్సు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో మల్లేష్ కు తలకు తీవ్ర గాయమైంది. టీవీఎస్ మోపెడు నడిపిస్తున్న యాదగిరికి సైతం గాయాలయ్యాయి. వీరిద్దరిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మల్లేష్ మృతి చెందాడు. యాదగిరికి సైతం తీవ్ర గాయాలు కావడంతో అతనిని హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లపై చేస్తున్న ఆరోపణలు నిరూపించాలి




- కాంగ్రెస్ నాయకులు ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్

**నార్సింగి, జూన్ 25 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయని, బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అవాస్తవమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, అంచనూరి రాజేష్, భరత్, బాలాజీ, లక్ష్మీ నర్సింలు, బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శేరిపల్లి గ్రామం లో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయన్న ఆరోపణలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించి నిరూపించాలని, ఒకవేళ ఇందిరమ్మ ఇల్లు అనర్హులకు మంజూరు చేసినట్లు నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. గత 10 సం బీఆర్ఎస్ పాలనలో శేరిపల్లి కి ఎన్ని డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డబ్బులతో నిర్మించిన ఇండ్ల ను సైతం అప్పటి ప్రభుత్వం పేదలకు పంచ కుండా వదిలి వేయడంతో శిథిలావస్థ కు చేరుకున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన 18 నెలల లోనే నిరు పేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు రావడం, రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ కావడం, ధరణి చట్టాన్ని తొలగించి భూ భారతి తీసుకు వచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే స్థానిక బీఆర్ఎస్ నాయకులు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని మండి పడ్డారు. అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అబద్దాలు చెప్తూ గ్రామాల్లో చిచ్చులు పెడుతున్నారని ఇది సమంజసం కాదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్దన్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, అంచనూరి రాజేష్, యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శేరిపల్లి గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భరత్, నాయకులు లక్ష్మి నర్సింలు, చేప్యాల బాలాజీ, జహీర్, కృష్ణగౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్ హయాంలోనే గ్రామ పంచాయతీల నిర్వీర్యం

- ఆవుల రాజిరెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు ఉగ్రవాదుల కంటే ప్రమాద కరం: ఆంజనేయులు గౌడ్



**నర్సాపూర్, జూన్ 25 (సిరిన్యూస్) :** నర్సాపూర్ పట్టణం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి మీడియా సమావేశం నిర్వహించిన ఈసమావేశంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసింది 9 రోజుల్లోనే 70.11 లక్షల రైతులకు ఖాతాల్లో 9 వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు జమ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామ పంచాయతీలు నిర్వీర్యం చేశారని. బీఆర్ఎస్ ప్రభు త్వం జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచ్ లకు నిధులు కేటాయించకపోవడంతో బీ ఆర్ ఎస్ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉండి గ్రామ పంచాయతీలో నిర్వీర్యం చేశారని రైతు బంధు ఎన్నికల సమయంలో మాత్రమే ఇచ్చారు. గోదాములు ఏర్పాటు చేసుకుని బియ్యం అక్రమ రవాణా చేశారని మీ హయాంలో రైతులు వడ్ల కల్లాల పైన ప్రాణాలు తీసుకున్నారని, రైతులను రెచ్చగొట్టి ప్రాణాలు తీశారని బీ ఆర్ ఎస్ నాయకులు ఉగ్రవాదుల కంటే ప్రమాదకరం అని ఆరోపించారు. రైతు భరోసా ఏక కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని కడుపు మంటగా ఉందా, ప్రజలకు జావాబు దారీగా పనిచేస్తున్నందుకు కడుపు మండుతుందా, అప్పుడు ప్రతిపక్ష నాయకులను ఎంతో ఇబ్బంది పెట్టారని, ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని అన్నారు ఇందిరమ్మ ఇండ్లతో పేదవారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని మా ప్రభుత్వం రైతుల, ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.. ఏక గ్రీవమైన గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులివ్వకుండా ఏళ్ల తరబడి జాప్యం చేసిందని తండాలను పంచాయతీలుగా మార్చి నిధులివ్వకుండా తండాలను నిర్వీర్యం చేసిందని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వెలగబెట్టింది ఏమి లేదని.. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఫోన్ ట్యాపింగ్ చేశారని దేశ చరిత్రలో అదో హేయమైన చర్య అని మండిపడ్డారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డికి పదవిపై ఉన్న ధ్యాస పేదలకు సేవచేయడంలో లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో భూ ఆక్రమణలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, అభిప్ ఖాన్, మణిదీప్, ప్రసాద్, శ్రీకాంత్, సుధీర్ కుమార్ గౌడ్, నాయకులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**చేగుంట, జూన్ 25 (సిరి న్యూస్):** చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సందర్శించారు.. వారికి చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం పోలీస్ స్టేషన్లో ఉన్న పలు రికార్డులను, తనిఖీ చేసి సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్, చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, ఎస్ ఐ 2 బిక్య నాయక్, ఏ ఎస్ ఐ, సమీయుద్దీన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు
# దూరంగా ఉండాలి

- చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి



**చేగుంట, జూన్ 25 (సిరి న్యూస్) :** చేగుంట ప్రభుత్వ పాఠశాలలో మత్తు, పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవి ఏ విధంగా అమ్మబడుతాయి, ఏవిధంగా కనబడతాయి, వాటిని ఎలా గుర్తించాలో అనే విషయాలను విద్యార్థులకు తెలియజేశారు.. చిన్నతనంలోనే మారకద్రవ్యాల గురించి తెలుసుకోవడం వలన మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచన్నారు.. ఒకసారి మత్తు పదార్థాలు అలవాటు పడితే, అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటికి అలవాటు పడి, అప్పులపాలై, ప్రాణాలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, విద్యార్థులు వాటి పట్ల అవగాహన కలిగి, ఆన్‌లైన్ బెట్టింగ్ కూ దూరంగా ఉండాలని, మీ తల్లి దండ్రులకు కూడా ఇటువంటి అలవాట్లకు దూరంగా ఉండేటట్లు చూడాలని, సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల విద్యాధికారి నీరజ, చేగుంట ఎస్సై 2 బిక్య నాయక్, రఘుపతి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, శారద, చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, రావుల వెంకటేష్, రేఖ, సురేందర్, రాధా, రమ, రమాదేవి, సరస్వతి, భవాని, శ్రీవాణి, ఉమా, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతు భరోసా అందించాం

- కాట శ్రీనివాస్ గౌడ్
- జిన్నారంలో రైతుల సంబరాలు
- భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**జిన్నారం, జూన్ 25 (సిరి న్యూస్) :** జిన్నారం అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, KSG యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడటం రాజకీయం కాదు



- చంద్రశేఖర్
- గ్రామ పంచాయతీల మీద అవగాహన లేదు
- జితేందర్ రెడ్డి
- ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు రాజిరెడ్డికి లేదు
- రాజేందర్ నాయక్

**నర్సాపూర్, జూన్ 25 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ నేతల మాటలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు దెయ్యాలు వేదాలు పలికినట్లు ఉన్నది.. కాంగ్రెస్ హయాంలో ఇప్పటివరకు ఎన్ని నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేశారో చేసుకోవాలని చిప్పల్ తుర్తి గ్రామాన్ని మాజీ మంత్రి హరీష్ రావు,

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పర్యటించగా గ్రామంలోని సమస్యలను పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు వారి దృష్టికి తీసుకువస్తే పంచాయతీ సెక్రటరీకి మెమో జారీ చేయడం సమంజసం కాదన్నారు. రాజి రెడ్డికి ఎమ్మెల్యేగా పోటీ చేసినట్లుగా మాత్రమే ప్రజలకు తెలుసని అంతకుమించి అవగాహన లేదన్నారు. జక్కపల్లి గ్రామంలో బీ ఆర్ ఎస్ నాయకుడు శ్రీనివాస్ విగ్రహా ఆవిష్కరణను రాజకీయం చేయడం తగదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు పై, ఎమ్మెల్యే సునీతా రెడ్డిపై, బీ ఆర్ ఎస్ పార్టీపై అవాకులు చవాకులు పేలితే మంచిది కాదని హెచ్చరించారు. నియోజకవర్గానికి రాజిరెడ్డి ఇప్పటివరకు ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాలని అన్నారు రాజిరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ

సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు జితేందర్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామ పంచాయతీలకు కేటాయిస్తే నిధుల నుంచి ట్రాక్టర్లను కొనడం జరిగిందని స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలు మురికి కాలువలను శుభ్రం చేశామన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పారిశుద్ధ్యం గ్రామంలో పేరుకు పోయిందని గ్రామాలలో వాస్తవానికి గమనించి మాట్లాడాలని అవగాహన లేకుండా మాట్లాడొద్దు అని అన్నారు..

**అవగాహన లేకుండా అర్థం లేకుండా మాట్లాడుతన్నరు**
**రాజేందర్ నాయక్**

రాజిరెడ్డి ప్రోటోకాల్ విషయంలో అవగాహన లేకుండా అర్థం లేకుండా మాట్లాడుతన్నారని నర్సాపూర్ నియోజకవర్గం 20 సంవత్సరాలు అభివృద్ధి సునీతా రెడ్డి అభివృద్ధి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేశామని ప్రతి సమావేశంలో అనడం సిగ్గుచేటని, రైతు భరోసా రూ.15000 ఇస్తామని రూ.12000 వేశారని మహిళలకు ఇచ్చే 2500 రూపాయలు ఏమైనా రాజు యువ వికాస్ ఎటు పోయింది ఎమ్మెల్యే సునీతా రెడ్డి పై బీ ఆర్ ఎస్ పై అవాకులు చవాకులు పేలితే మంచిది కాదని సుతా రెడ్డి కాలి గోటు తో మీరు సరిపోరని హెచ్చరించారు. నియోజకవర్గానికి రాజిరెడ్డి ఇప్పటివరకు ఎన్ని నిధులు తెచ్చారొ ప్రజలకు చెప్పాలన్నారు.. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయుముద్దీన్, రాష్ట్ర నాయకులు సత్యం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, ఆనంద్ కుమార్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# అందోల్‌లో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషనర్ భక్కి వెంకయ్య పర్యటన

**అందోల్, జూన్ 25 (సిరి న్యూస్) :** అందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ లో రాష్ట్ర ఎస్సి ఎస్టి కమీషనర్ భక్కీ వెంక్కయ్య జోగిపేట లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. అంతే కాకుండ మాజీ ఎంపీపీ రామగౌడ్ స్వహాగృహంలో కొద్దిసేపు బస చేశారు. ఆ తరువాత ఆందోల్ ఉన్నటువంటి






గురుకుల పాఠశాలలో తనిఖీ చేశారు . ఈసందర్భంగా బాక్కి వెంకయ్య మాట్లాడుతూ ప్రిన్సిపాల్ లింగారెడ్డి తో కలసి చెట్టు నటీ నీరు పోశారు. అంతే కాకుండాప్రిన్సిపాల్ లింగరెడ్డి కీ విద్యార్థుల కీ ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలి ఆన్నారు.అంతే కాకుండ క్లాస్ రూమ్ లో వెళ్ళి విద్యార్థులకు టైమ్ కీ భోజనం పెడుతున్నారా మెను ప్రకారం అన్నీ మీకు అందుతున్నాయా అన్ని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు.అంతే కాకుండ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ భవనానికి సర్వే నెంబర్ 1141భూమి లో రెండు ఎకరాలు భూమి కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అంతే కాకుండా బక్కీ వెంకయ్య ట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఎస్సి ఎస్టీ కేసులు ఎక్కడ పెండిగ్ ఉన్నాయెా ఎస్ఐ, సీఐ లకు అడిగి తెలుసుకుంట్ట ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, ఉప తహసీల్దార్ మధుకర్ రెడీ, సంగారెడ్డీ జిల్లా ఎస్సి ఎస్టీ విజిలేన్స్ కమిటి మెంబర్ కసపాక ఇమ్మయ్య, టిఆర్ఎస్ మాజీ ఎంపీపీ బాలయ్య, మాజీ కౌన్సిలర్ ప్రవీణ సంతోష్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ డాక్కూరి శంకరయ్య, బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగభూషణం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొయ్యల సత్యం,పెండ గోపాల్, దుర్గయ్య, తుడుం పోచయ్య, సుధాకర్ గౌడ్, డాకూరు మల్లేశ్, అల్మాయి పేట మోగులయ్య, నాగరాజు, గొల్ల యాదయ్య, దిన బంధవ్, శేఖిల్, ఆందోల్ మల్లేషం,తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో పూర్ణహుతి



**గుమ్మడిదల, జూన్ 25 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో గల భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున ఆలయంలో పూర్ణహుతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. ఆసక్తిగల భక్తులు ఎవరైనా ముందుగానే నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త భాస్కర్ గౌడ్, అర్చకులు, ఆలయ సిబ్బంది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- చెడు వ్యసనాల బారిన పడొద్దు
- గుమ్మడిదల ఎస్సై భరత్ భూషణ్




**గుమ్మడిదల, జూన్ 25 (సిరి న్యూస్):** విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గుమ్మడిదల ఎస్సై భరత్ భూషణ్ విద్యార్థులకు సూచించారు. బుధవారం గుమ్మడిదల పురపాలక సంఘంలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు బాగుండాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు యువత బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల మానవ జీవితపు నడక దారి తప్పుతుందని అన్నారు. మత్తుపదార్థాలను సేవించి వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరగడంతో పాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించిన వారు అవుతున్నారని సూచించారు. విద్యార్థులకు దురాలవాట్లకు బానిసలు అయితే జరిగే నష్టం ఏ విధంగా ఉంటుందో చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల విద్యాధికారి డి.రాంబాబు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ 2025 -26 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం 24-06-25 సాయంత్రం జె ఎస్ ఆర్, గార్డెన్స్ లో జరిగింది. క్లబ్ అధ్యక్షునిగా లయన్ పరియాద రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా రుద్రారం కిరణ్ గౌడ్, కోశాధికారిగా మంగళపర్తి వెంకటేశం, ప్రమాణం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఇన్స్టా లేషన్ అధికారిగా ఎల్ ఎన్, జి ఆర్, సూర్యరాజ్, ముఖ్య అతిథిగా పి సి ఓబుల్ రెడ్డి రాములు గౌడ్ అనంతరావ్ కులకర్ణి విజయందర్ రెడ్డి, రామప్ప, యల్ ఎన్ హన్మంత్ గౌడ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జులై 30 వరకు సమస్యలు పరిష్కరించాలి



- ఎస్సీ ఎస్టీ కమిషన్ కుల సంఘాల నాయకులు, అధికారులతో సమీక్ష
- జిల్లాలో ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూడాలి
- అంబేద్కర్ ఓవర్సీస్ స్కీంపై అవగాహన కల్పించాలి
- బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 25 (సిరి న్యూస్) :** జులై 30వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ కేసులో భూముల సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ నిర్వహించినట్లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులతో జరిగిన సమీక్ష సమావేశానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారుల నిర్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పెండింగ్ కేసులు జూలై 30వ తేదీలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి నెల అన్ని మండలాలలో పౌర హక్కుల దినోత్సవం కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి తహసీల్దారులు ,ఎస్సైలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. అలా హాజరుకాని అధికారులకు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఎస్ నుండి వచ్చే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసమే వినియోగించాలన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ పథకంపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందేల చూడాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ హాస్టల్ లో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు ఎస్సీ ఎస్టీలకు 41 శాతం కేటాయించినందుకు జిల్లా యంత్రాంగాన్నీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ భూ సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుకూలంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం రమేష్, రాంబాబు నాయక్, శంకర్, నీలాదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 25 (సిరి న్యూస్) :** భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఆర్ డి ఓ లను,మండల తహసీల్దార్ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు వేగవంతంగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్, డేటా కరెక్షన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనేపరిష్కరించాలని,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణజరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించిపరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీందర్ రెడ్డి ,అశోకచక్రవర్తి ,పాండు, రామ్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యయనం 50 సంవత్సరాలు పూర్తి

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సదస్సు కాంగ్రెస్ పార్టీ విధించిన భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా

కార్యాలయంలో 50 ఏళ్ళ నాటి కాంగ్రెస్ రచించిన దమనకాండ ని నిరసిస్తూ" రాజ్యాంగ హనన దినం "(సంవిదాన్ హత్య దివాస్ ) కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా కార్యలయం లో ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి

ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి , చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ టైం లో జైల్ కి వెళ్లిన పెద్దలను సన్మానించడం జరిగింది.



# విద్యను వ్యాపారంగా మార్చొద్దు

- కలర్స్ స్కూల్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి
- పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్



**కొండాపూర్, జూన్ 24 (సిరి న్యూస్) :** విద్యను వ్యాపారంగా మారుస్తున్న సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ చింతల్‌లో గల కలర్స్ స్కూల్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలని ఈరోజు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని మానుకోవాలని కలర్ స్కూల్లో బుక్స్ అమ్ముతున్నారని ఎంఇఓ గారికి కాల్ చేసి చెప్పగా వెంటనే స్పందించిన ఎంఈఓ గారు సందర్శించి బుక్స్ స్టోర్ రూమ్ను సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు బన్నీ, సిద్దు, అనిల్, నాని తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా
- పటాన్ చెరువు నియోజకవర్గంలోని ప్రతి రైతుకు రైతు భరోసా అందించాం
- పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు, జూన్ 25 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని ప్రతి రైతు ఆరిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని... అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గ పరిధి లోని రైతులకు రైతు భరోసా నిధులు అందించడంలో కీలక పాత్ర పోషించిన పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పటాన్ చెరువు లోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంలో పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని రైతులకు నిధులు విడుదల కాకపోవడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి.. నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మతిన్, విఠల్ రెడ్డి, మాధవ రెడ్డి, బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి



పటాన్ చెరువు జూన్ 25 (సిరి న్యూస్) : పటాన్ చెరువు నియోజకవర్గం లో పలు మున్సిపాలిటీలో మనసు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని నవరత్ నవభారత్ నిర్మాణ్ యువసేన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు మెట్టు శ్రీధర్ అన్నారు. మున్సిపాలిటీ లు గా మార్చి ముందు మార్చే ముందు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని సేకరించాల్సి ఉండేదని అన్నారు. మున్సిపాలిటీ ల ఏర్పాటు పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొందని, పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని

- **నవ భారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్**

మెట్టు శ్రీధర్ అభిప్రాయపడ్డారు. గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీలి వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హోదాను కొల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని, గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులు బాట్లు కోల్పాయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేశారు.

# ఆలయ భూములను కాపాడాలి

- **ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి**



**గుమ్మడిదల, జూన్ 25 (సిరి న్యూస్) :** గుమ్మడిదల గ్రామంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ భూములను కాపాడాలని ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గుమ్మడిదల తహసిల్దార్ పరమేశం కు వినతి పత్రాన్ని సమర్పించారు. కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ భూములను పాత రికార్డుల ప్రకారమే ఉండాలని ప్రస్తుతం ఇతరుల చేతిలో ఉన్నాయని వాటిని తొలగించి ఆలయ భూములను ఆలయం పేర వచ్చే విధంగా తగు చర్యలు తీసుకొని ఆలయ కమిటీకి అప్పగించాలని ఆయన వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ మగులయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఉదయ్ కుమార్, పోచుగారి రవీందర్ రెడ్డి, బాలరాజ్, మల్లేష్, నర్సింలు పాల్గొన్నారు..

# కేతకి ఆలయంలో భక్తుల కోలాహలం

**ఝరాసంగం, జూన్ 25 (సిరి న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అమావాస్యను సందర్భంగా భక్తుల కోలాహలం నెలకొంది. అమావాస్య సందర్భంగా భక్తులు ఇక్కడికి భారీగా తరలివచ్చి దైవదర్శనాలు తీసుకుంటారు. అమావాస్య సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాకుండా కర్ణాటక మహారాష్ట్రలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయాన్నే భక్తులు ఇక్కడికి తరలివచ్చి ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి దైవదర్శనాల కోసం ఆలయం చుట్టూ బారులు తీరి దైవదర్శనాలను చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా క్యూ పద్ధతిన దైవ



దర్శనాలు గావించారు.ఆలయ ఆవరణలోని అన్నదాన సత్రంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, రూలర్ సీఐ హనుమంతు, ఝరాసంగం ఎస్.ఐ నరేష్ పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ఎన్నిక



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్, లో అడ్మిషన్స్ కొరకు జిల్లా స్థాయిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం, సంగారెడ్డి నందు ఎనిమిది 8, సం" బాల బాలికలకు బెటర్ స్టే టెస్టులను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పోటీలో విద్యార్థులు బాలురు 21, బాలికలు 14 క్రీడాకారులకు సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పోటీలో వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది. స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ హైదరాబాద్ నుండి వృషీందర్ కుమార్ అబ్జర్వర్ గా రావడం జరిగిందని ఈ యొక్క జిల్లా స్థాయి సెలక్షన్ విజయవంతం చేయడం జరిగిందని జిల్లా యోజన మరియు క్రీడా అధికారి ఖాసిం బేగ్ పేర్కొన్నారు.

# విష్ణువర్ధన్‌కి డాక్టరేట్ అవార్డు




**గుమ్మడిదల రూరల్, జూన్ 25 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ కి నేడు డాక్టరేట్ పురస్కారం లభించింది గత నాలుగు సంవత్సరాలుగా విజ్ఞాన దర్శిని సంస్థలో భగంగ (యాంటీ సుపరిస్టేషన్) మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడి సుమారు నాలుగు రాష్ట్రాల్లో పర్యటించి 100 కు పైగా కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ఛత్తీస్గఢ్ బార్డర్ లో గల గోండు గుడాలలో సుమారు 23 కుటీర అక్షరాభ్యాస సంస్థలను నిర్మించి 41 ప్రజా సంఘాలతో 8 మంది రిటైర్డ్ జడ్జీలతో మూఢనమ్మకాల నిర్మూలన ప్రతిపాదన పత్రాన్ని కేంద్ర రాష్ట్ర కమిటీలకు అందజేయడంలో ముఖ్యపాత్ర వహిస్తూ ఇదివరకే నాలుగు జాతీయ అవార్డులు మూడు రాష్ట్రీయ అవార్డులు అందుకున్నారు వీటిని గుర్తించిన అమెరికన్ మెరిట్ కౌన్సిల్ యూనివర్సిటీ వాళ్ళు నేడు హైదరాబాదులో గల ఏఎస్ రావు నగర్ పబ్లిక్ గార్డెన్స్ లో డాక్టరేట్ ని అందచే

- **4సంవత్సరాల కృషికి ఫలితమే డాక్టరేట్**
- **విష్ణువర్ధన్**

శారు ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి యూనివర్సిటీ చీఫ్ మీను సింగ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మిస్ తెలంగాణ శరత్ మెహర ప్రత్యేక ఆహ్వానితులుగా నిలిచారు



# లీగల్ సెల్ టీపీసీసీ సమావేశం



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** లీగల్ సెల్ -టీపీసీసీ అధ్యక్షులు పోన్నం అశోక్ గౌడ్ నాయకత్వంలో, 2025 జూన్ 25వ తేదీన సంగారెడ్డిలో లీగల్ సెల్ సమావేశం నిర్వహించబడింది. ఈసందర్భంగా, సంగారెడ్డి జిల్లా నుండి వచ్చిన న్యాయవాదులు, లీగల్ సెల్ సభ్యులు పెద్ద ఉత్సాహంతో అధ్యక్షులు పోన్నం అశోక్ గౌడ్ ని హర్షోత్సాహాలతో స్వాగతించారు. సమావేశంలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలు మరియు సవాళ్లపై చర్చించబడింది. అలాగే, లీగల్ సెల్ మరియు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై దృష్టి పెట్టారు. ఆప్యాయతగా, గౌరవ సూచకంగా న్యాయవాదులు అధ్యక్షులను సన్మానించారు. ఈకార్యక్రమంలో మొమిన్ రోషన్ జమీర్, సంజయ్ కుమార్ గారు, ఉమాశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి , నరేందర్ రవీందర్ వేను గోపాల్ గౌడ్ వంశీ మోయినుద్దీన్ సాహెబ్, ప్రకాశ్ రాజ్ సురేందర్ రాజ్ కుమార్, నిజాముద్దీన్, అఫ్తాబ్ పాల్గొన్నారు.


# శాస్త్ర సాంకేతిక విజ్ఞానమే విద్యాభివృద్ధికి పునాది



- ఎంఈఓ నాగేశ్వర్ నాయక్
- రోబోటిక్స్ లో విద్యార్థుల విద్యార్థులకు అవగాహన

**పటాన్ చెరువు జూన్ 25 (సిరి న్యూస్) :** నేటి ఆధునిక విద్యా విధానంలో రోజు రోజు కు మారుతున్న కొత్త కొత్త పద్ధతులు అనుసరిస్తూ విద్యాభివృద్ధికి బాటలు వేసుకోవాలని పటాన్ చెరువు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్న పాఠశాలలో విద్యార్థులకు రోభో టెక్స్ పై అవగాహన కల్పించారు. సింక్రాని లీడర్‌షిప్ సందర్శన - రోబోటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ చాటి చెప్పాలని ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈ రోజు పటాన్ చెరువు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పాఠశాలలో సోహం అకాడమీ సహకారంతో, సింక్రాని సంస్థ మద్దతుతో 2024-25 విద్యా సంవత్సరంలో రోబోటిక్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింక్రాని లీడర్‌షిప్ టీం పాఠశాలను సందర్శించి, విద్యార్థుల ప్రాజెక్టులను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పటాన్‌చెరు విద్యార్థులు బ్లూ టూత్‌తో పనిచేసే సర్వింగ్ రోబోను, జిల్లా పరిషత్ హై స్కూల్ బీరంగూడ విద్యార్థులు కొయల గనుల మోడల్‌ను, జిల్లా పరిషత్ హై స్కూల్ రామంతాపూర్ విద్యార్థులు ఎఫ్ టి సి రోబోను ప్రదర్శించారు. వీరి ప్రతిభ చూసి సింక్రాని టీం ఆశ్చర్యపోయింది. వారు విద్యార్థులతో సూటిగా మాట్లాడి, ప్రాజెక్టులపై ప్రశ్నలు అడిగి, వారి ప్రతిభను మెచ్చుకున్నారు.. ఈసందర్శనలో సింక్రాని లీడర్‌షిప్ టీం నుంచి డెనిస్, మైకేల్ మాథ్యూ, సోహం అకాడమీ వ్యవస్థాపకుడు సహదేవ్ కొమరగిరి, జిల్లా సైన్స్ ఆఫీసర్ సిద్ధారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి స్పందన చౌదరి, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. దీంతో పాటు ఇదే రోజు, 8వ తరగతి విద్యార్థుల కోసం ఒకరోజు రోబోటిక్స్ రీట్రైనింగ్ వర్క్‌షాప్ కూడా నిర్వహించారు దాదాపు 80 మంది విద్యార్థులు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రాథమిక రోబోటిక్స్ సూత్రాలు నేర్చుకున్నారు. ఈ సందర్శన ప్రభుత్వ పాఠశాలల్లోనూ సాంకేతిక విద్యను ఎలా విజయవంతంగా అమలు చేయవచ్చో, అనే అంశాన్ని తెలిపిందని స్కూల్ హెడ్మాస్టర్ స్పందన చౌదరి తెలిపారు. అలాగే పరిశ్రమలు పాఠశాలలతో కలిసి పని చేస్తే పిల్లలు ఎలా సృజనాత్మకంగా ఎదగగలరో చక్కగా చూపిందన్నారు..గత కొన్ని సంవత్సరాలలో, సోహం అకాడమీ ప్రతినిధి సహదేవ్ మాట్లాడుతూ తెలంగాణలోని 23 జిల్లాల్లో 391 పాఠశాలల్లో మొత్తం 62,000 మంది విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణను విజయవంతంగా అందించిందన్నారు. . అలాగే, 3,200 మంది డిగ్రీ విద్యార్థులు ఈ శిక్షణలో భాగంగా ఉన్నారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్త జిల్లాలు పాఠశాలలతో కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడికి నియామకపత్రం అందజేత


Mobile: 9600333608
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

Date: 24th June 2025

Dear Shri Topaji Anantha Kishan garu,

I am delighted to share that Shri Mallikarjun Kharge ji, Hon'ble President of the Indian National Congress, has appointed you as General Secretary of the Telangana Pradesh Congress Committee on June 09, 2025.

This appointment is a testament to the trust reposed in your commitment, leadership, and steadfast dedication to the core values of the Congress Party. Your vast experience and grounded connect with the people will be invaluable as we work to further strengthen the organisation across the state.

At a time when Telangana is undergoing a crucial political and social transformation, your leadership will play a vital role in energising the party structure at every level - from the grassroots to the top.

On this important occasion, I extend my heartfelt congratulations and look forward to your active role in building a stronger, vibrant Congress Party under the leadership of Shri Mallikarjun Kharge ji, Hon'ble President, Indian National Congress, Smt. Sonia Gandhi ji, Hon'ble Chairperson, Congress Parliamentary Party, Shri Rahul Gandhi ji, Hon'ble Leader of Opposition, Lok Sabha, Ms. Meenakshi Natarajan ji, AICC In-charge for Telangana, Shri A. Revanth Reddy garu, Hon'ble Chief Minister of Telangana.

Wishing you strength, resolve, and great success in fulfilling this new responsibility.

With warm regards,

Yours sincerely,

(B. Mahesh Kumar Goud, MLC)
President, Telangana Pradesh Congress Committee

Shri Topaji Anantha Kishan,
H.No. 2-2-51, Madhava Nagar,
Near Old Post Office,
Sangareddy-502001.
Mobile: 9493786008, 9963676008

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా తోపాజి అనంత కిషన్ నియామక పత్రాన్ని అందజేసిన ఏసీసీ అధ్యక్షుడు, మహేష్ కుమార్ గౌడ్, రేవంత్ రెడ్డి సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంల కాంగ్రెస్ కార్యకర్తలు, జగ్గారెడ్డి ఎసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

## కాలిపోయిన యువకుని మృతదేహం లభ్యం

**హత్నూర, జూన్ 25 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో గల నిర్మానుష ప్రాంతం ఇప్పల కుంటలో పూర్తిగా కాలిపోయి యువకుడి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పూర్తిగా పెట్రోల్ పోసి తగలబెట్టిన. బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళితే సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయసు గల యువకుడు యొక్క మృతదేహాన్ని కాల్చివేయబడిన స్థితిలో గుర్తించడం జరిగింది. ఇతను గ్రే కలర్ జీన్స్ ప్యాంటు వేసుకుని , కుడి చేతికి వెండి కడియం కలదు మృతుడి ఆచూకీ తెలిసిన ఎవరైనా గుర్తించినచో హత్నూర పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్లు 8712656752 జిన్నారం సి ఐ 8712656730 ,8712661845 సమాచారం ఇవ్వాలని స్థానిక హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి

- సంగారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో గల సమస్యలు అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన విడుతలుగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వార్డు ఆఫీసర్లకు దిశా నిర్దేశం, నోటీసులు జారీ చేయడం, పర్యటించుట ప్రజాప్రతి నిధులతో కలిసి ముమ్మర చర్యలు చేపడతామన్నారు. పర్యావరణ పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. మహబూబ్ సాగర్ చెరువులో మురికి నీరుని శుద్ధి చేసే యంత్రాలను త్వరలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందని త్వరలోనే మురికి నీరు శుద్ధి చేసి ఆ నీటిని చెరువులోకి వదలడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం సంగారెడ్డి లోని అనుమతి లేని అక్రమంగా నిర్మిస్తున్న భవనాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని అనుమతి లేకుండా ఎవరైనా నిర్మాణం చేపడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు.



## డీలర్ రాజయ్య జ్ఞాపకాలు మరువలేనివి




**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్) :** భూంపల్లి మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ డీలర్ రాజయ్య మృతి గ్రామానికి తీరని లోటు అని గ్రామ ఎంపిటిసి బాలమల్లేషం గౌడ్,మండల రేషన్ డీలర్ అధ్యక్షులు నారాయణ్ రెడ్డి లు అన్నారు. బుధవారం రాజయ్య మృతదేహానికి మండల రేషన్ డీలర్స్ తో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ,రేషన్ డీలర్స్ మాట్లాడుతూ, నలభై సంవత్సరాల నుండి రేషన్ డీలర్ గా గ్రామానికి అందించిన సేవలు గ్రామ ప్రజల మనసులో చిరకాలం నిలిచిపోతుందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ మంద లక్ష్మ రెడ్డి,స్వామి,నర్సింలు, నాగభూషణం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ బీజేపీతోనే సాధ్యం



- బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్

**నారాయణఖేడ్ జూన్ 25 (సిరి న్యూస్) :** దేశంలో నరేంద్రమోదీ, సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ అన్నారు. మండలంలోని చాప్ట కే సీతారాం తాండలలో బీజేపీ పార్టీ గత 11 సంవత్సర కాలంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆయుస్మాన్ భారత్ ద్వారా అందరికి నాణ్యమైన విద్య, వైద్యం పీఎం ఈజీపి, ముద్ర యోజన ద్వారా లోన్లు,గ్రామ సాడక్ ద్వారా గ్రామాలలో రోడ్లు, జాతీయ రహదార్లకి పెద్ద పీఠ వేషాలు అన్నారు.స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణ, గ్రామాలలో పారిశుధ్యం, ఇల్లు లేని పేదల కోసం పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇండ్ల మంజూరు,అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ అభివృధి పరిచి ప్రపంచంలోనే భారత్ను 4వ స్థానంలో ఉంచారాని అన్నారు.అలాగే పీఎం శ్రీ పథకం కింద చాప్ట కె జిల్లా పరిషత్ స్కూల్ మంజులయిందని ఆ పథకం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సింల కు సన్మానించారు..రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్, బూత్ అధ్యక్షులు రాంజీ,నావనాథ్,అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ రథయాత్రకు రావాలి



**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్) :** ఈనెల 29న పూరి జగన్నాథ్ రథయాత్ర సిద్దిపేట లో జరగనుందని ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకి ఆహ్వాన పత్రికను అందజేశారు నిర్వాహకులు. ఒరిస్సా రాష్ట్రం లోని ప్రసిద్ధ పూరి జగన్నాథ్ దేవాలయం లో జరిగే రథయాత్ర మన సిద్దిపేట లో జరగడం సంతోషం మని ఎంతో గొప్ప పుణ్యమని,ఇలాంటి కార్యక్రమంకు పూనుకున్న కార్యక్రమ నిర్వహకులను మాజీమంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు. రెండవ సారి జరిగే ఈ రథయాత్ర లో సిద్దిపేట ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వైద్య సేవలు బాగుండాలి



- వైద్యాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలి
- కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారులతో కలెక్టర్ హైమావతి సమీక్ష

**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని,ఈ విషయమై వైద్యాధికారులు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందిస్తున్న వివిధ ఆరోగ్య సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షయ వ్యాధి కార్యక్రమంలో భాగంగా టిబి ముక్తి అభియాన్ పైన జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య సేవల గురించి,ప్రోగ్రామ్ ఆఫీసర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు.. అనంతరం టిబి స్క్రీనింగ్ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,మాతా,శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా,గర్భిణీ స్త్రీ నమోదు దగ్గర నుంచి ప్రసవం అయ్యేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన ఎప్పటికప్పుడు వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తద్వారా మాతృ,శిశు మరణాలను, సిజేరియన్ ప్రసవాలను తగ్గించవచ్చని సూచించారు. పీహెచ్సీ వారిగా సంవత్సర కాలంలో జరిగిన శిశు మరణాలపై పూర్తి నివేదికను అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ హెచ్ఐఎంఎస్ సేవలపైన రివ్యూ నిర్వహించారు, అందులో భాగంగా వైద్య అధికారులకు,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో,ఓపి సంఖ్య పెంచాలని ఈ సంజీవిని పోర్టల్ లో ఓపి సేవల పొందిన పేర్లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని మనకిచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాల సేవలో మొదటి స్థానంలో నిలిపేందుకు సిబ్బంది కృషి చేయాలని, తాను ఆకస్మిక తనిఖీకి ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తానని,సమయపాలన పాటించని వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. పల్వన్ కుమార్, సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్ శాంత, ప్రభుత్వ గజ్వేల్ ఆసుపత్రి డాక్టర్ అన్నపూర్ణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వోలు డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్ డాక్టర్ అరుణ్, పిపి యూనిట్, సి హెచ్ సి, ఏరియా హాస్పిటల్, బస్తీ దవాఖాన వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

- జూనియర్లను ర్యాగింగ్ చేయరాదు
- ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్):** ప్రభుత్వ కళాశాలలోని వైద్య విద్యార్థులకు అన్ని వసతులు అందుతున్నాయా అని, జూనియర్లను సీనియర్లు ర్యాగింగ్ చేయరాదని ప్రభుత్వ వైద్య విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ హైమావతి మాట్లాడారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా ప్రిన్సిపాల్ ఛాంబర్ లో కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, సిబ్బందితో కాలేజ్ లో వైద్య కోర్సుల వివరాలు, విద్యార్థులకు బోధించడానికి అవసరమైన పరికరాలు, ప్రాక్టికల్స్ చేయడానికి ల్యాబ్ లు,సెక్యూరిటీ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం చూసి కాలేజీలోని వివిధ విభాగాలు, ల్యాబ్ లు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం,మూడో సంవత్సరం లెక్చర్ గ్యాలరీలలో విద్యార్థులతో మాట్లాడి ర్యాగింగ్ చేస్తున్నారా,యాంటీ ర్యాగింగ్ కమిటీలు వేశారా,కెరీర్ కౌన్సిలింగ్ ఇస్తున్నారా అని అడిగి తెలుసుకుని,ఏదైనా సమస్యలు ఉంటే పేపర్ మీద కంప్లైంట్స్ రాసి కంప్లైంట్ బాక్స్ లో వేయాలని సూచించారు. అలాగే మంచిగా చదివి,పిజీలు సూపర్ స్పెషాలిటీ కోర్సులు చదివి,ప్రజలకు మంచి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ అన్నపూర్ణ, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.



# అన్నదానం.. మహాదానం

- ఆర్యవైశ్య నేతలు



**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్) :** పేదవారి ఆకలి తీర్చేందుకు అన్నదానం మహా దానమని, అన్న ప్రసాదం వల్ల ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్యవైశ్య నేతలు తెలిపారు. ప్రతి అమావాస్య రోజు మహిళా విభాగం వారిచే ప్రతి అమావాసనాడు మాడల్ బస్టాండ్ పాత బస్టాండ్ ఆవరణలో ప్రతి అమావాస్య నాడు అన్న ప్రసాదం జరుగుతుందని,దాదాపు నాలుగు వందల మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. అలాగే స్థానిక వైశ్య భవనము నందు వాసవి మాత మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో దాదాపు రెండు వందల మందికి అన్న ప్రసాద చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధి కూర శ్రీనివాస్,ఆర్యవైశ్య భవన్ కమిటీ అధ్యక్షులు అయిత బాల రాజేశం, సంఘ ప్రతినిధులు రాజూరిచందు, కోర్తివాడ లక్ష్మణ్, జూలూరు శ్రీనివాస్,రాచకొండ శివకుమార్, పోశెట్టి శ్రీకాంత్, చింత రాజేంద్రప్రసాద్, గంప కృష్ణమూర్తి, చకిలం రవి,బెజగం ప్రశాంత్,పుల్లూరు శివకుమార్, శివ శ్రీనివాస్, మురికి వెంకట లింగం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలా అండగా ఉంటా

- పరామర్శలతో ధైర్యాన్ని నింపిన హరీశ్ రావు



**సిద్దిపేట జిల్లా, జూన్ 25 (సిరి న్యూస్) :** అర్బన్ మండలం నాంచారు పల్లి గ్రామం లో ఇటీవల గ్రామ మాజీ ఎంపీటీసీ రంగం భార్య అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు నర్సింహులు ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందగ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసీ, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని విధాలా అండగ ఉంటానని భరోసానిచ్చారు. గ్రామంలో మాజీ వార్డ్ సభ్యులు గణేష్ తండ్రి చక్రపాణి ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిద్దిపేట జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, అదేవి దంగా కాంగ్రెస్ నాయకులు మిద్దె రవి తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.